నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 315 | మంగళవారం, 07 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




కేసీఆర్ తోవ్వలోనే రేవంత్ రెడ్డి




# ఆధ్యాత్మికం.. టూరిజం!

## ఆలయాలపై రేవంత్ ఫోకస్

ఏపీ, తెలంగాణలోని పలు ఆలయాలకు వెళ్లి, ప్రార్థన చేసి, ఆధ్యాత్మిక అనుభూతి పొందుతాం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆయన హయాంలో ఆధ్యాత్మికంగా.. ఆలయాలకు ప్రాధాన్యం ఇచ్చారు. పూజలు, హోమాలు చేయించారు.. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా అదేబాటలో నడుస్తున్నారు. ఇటీవల ఓంకారేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన, భద్రాచలం సీతారామ కల్యాణ మహోత్సవం, సోమవారం (ఏప్రిల్ 6) బాసర సరస్వతి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ఇట్లా ఒక్కొక్క ఆలయం దగ్గరా సీఎం కనిపిస్తున్నారు. గతంలో కేసీఆర్ యాదాద్రి వంటి ఆలయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి యాగాలు నిర్వహించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదేమార్గంలో నడుస్తున్నారా? లేక మరేదైనా కారణం ఉందా?.. ఈ ఆధ్యాత్మిక కోణం.. కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ప్లస్ అవుతుందా? అనే అంశాలు పొలిటికల్ సర్కిళ్లలో పెద్ద ఎత్తున చర్చలోకి వస్తున్నాయి.

వాస్తవ తెలంగాణ :

- దేవాలయాల బాటపట్టిన రేవంత్
- ఓంకారేశ్వరం నుంచి బాసర వరకు
- రామప్ప శైలిలో ఓంకారేశ్వరస్వామి ఆలయం
- దక్షిణ కాశిగా అభివృద్ధి చేసే చాన్స్
- ₹700 కోట్లు ఖర్చు చేయనున్న సర్కారు
- ఎనిమిది ఎకరాల్లో శివాలయాల సమూహం
- భద్రాచలంలోనూ అభివృద్ధి పనులు
- ₹351 కోట్లతో ఆలయ విస్తరణకు చర్యలు
- ₹251 కోట్లతో సమ్మక్కసారలమ్మ గద్దెల అభివృద్ధి
- బాసర ఆలయ అభివృద్ధికి ₹225 కోట్లు

7

**టెంపుల్ టూరిజం.. యువతకు ఉపాధి మార్గం**

**రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ**





మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రి ఆలయానికి ₹1,800 కోట్లు ఖర్చు చేసి ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేశారు. యాగాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై దృష్టి పెడుతున్నారు. ఇక.. రేవంత్ "నేను ప్రాక్టీసింగ్ హిందూ" అని చెప్పుకుంటూ, ఆలయాలను రాజకీయాల నుంచి దూరంగా ఉంచాలని నిర్ణయం తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది.

# రబీ చివరి పంటలకు నీరందించాలి

**జలాశయాల్లో పూడికతీత పనులు చేపట్టాలి**

**తాగునీటి కోసం సరిపడా నీటిని నిల్వచేయండి : అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం**



హైదరాబాద్ :**వాస్తవ తెలంగాణ** :రాష్ట్రంలో చివరి దశలో ఉన్న రబీ పంటలకు నీరందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలసౌధలో రబీ పంటలకు నీరు, జలాశయాలలో పూడికతీత తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. పంటలు ఎండిపోకుండా అన్ని ప్రధాన, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్ట్‌ల్లో అందుబాటులో ఉన్న నీటిని గరిష్ఠంగా వినియోగించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక పరిస్థితుల మేరకు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగులో ఉన్న 6.30 లక్షల ఎకరాల పంటలకు రబీ సీజన్‌లో ఇప్పటివరకు సాగునీటి సౌకర్యం కల్పించామనీ, కొన్ని చోట్ల చివరి దశలో ఉన్న పంటలకు నీరందించాలని ఆదేశించారు. ఈ సీజన్‌లో తాగునీటి అవసరాలను తీర్చడానికి అన్ని చెరువులను నింపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జూరాల ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం 1.66 టీఎంసీల నీటి నిల్వ ఉందనీ, నారాయణపూర్ ద్వారా రావాల్సిన 0.5 టీఎంసీలు సకాలంలో రాకపోతే కొరత ఏర్పడే అవకాశం ఉందని అధికారులు మంత్రికి వివరించారు. గత సంవత్సరం కర్ణాటక నుంచి ఒక టీఎంసీ నీటిని సమకూర్చామని గుర్తు చేశారు. జూరాల రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, జలాశయాల్లో పూడికతీత సాధ్యాసాధ్యాల సమాచారంతో కూడిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తొలగించిన మట్టిని రైతులకు ఉచితంగా సరఫరా చేయాలన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల పునరుద్ధరణ కోసం సీడబ్ల్యూపీఆర్ఎస్ అప్పగించిన అధ్యయనాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్, టన్నెల్ ఇంజనీరింగ్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ (జనరల్) రమేష్ బాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ లో నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలు

2

# సింగరేణిలో భట్టి అవినీతిపై విచారణకు సిద్ధమా?

హైదరాబాద్:**వాస్తవ తెలంగాణ** :సింగరేణిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అవినీతిపై విచారణకు సిద్ధమా? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ''సేవ్ సింగరేణి'' రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కార్మికుల కారుణ్య నియామకాలపై కాకుండా ప్రభుత్వ అవినీతిపై విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని కొంత పూడ్చేందుకు గత ప్రభుత్వం కొన్ని సడలింపులతో 20 వేల మంది కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలసీపై ఎంక్వైయిరీ ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాజస్థాన్ ప్రభుత్వంతో సింగరేణి సంస్థ రూ.11 వేల కోట్ల ఒప్పందం చేసుకుందని కవిత చెప్పారు. ఒక మెగావాట్ విద్యుత్‌కు అయ్యే ఖర్చుకు మూడు రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టే విధంగా ఆ ఒప్పందం ఉందని తప్పుపట్టారు. అదే విధంగా లిథియం రిఫైనరీ అంటూ అల్ట్ మిన్ అనే చిన్న కంపెనీతో రూ. 2,250 కోట్ల ఒప్పందం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 27 లక్షలు కూడా ఆదాయం లేని సంస్థతో రూ. 2,250 కోట్ల ఒప్పందం ఎలా చేసుకున్నారని ఆమె ప్రశ్నించారు.



డీజిల్ కుంభకోణంలో రూ.250 కోట్లు, అదనపు ఛార్జీలు వసూలు చేయలేక రూ.వెయ్యి కోట్లకు పైగా, లీకేజీ కారణంగా రూ.24 కోట్లు, నిబంధనల ఉల్లంఘనల కారణంగా రూ.74 కోట్లు సింగరేణికి నష్టం చేశారని కవిత చెప్పారు. ఈ విషయాన్ని కాగ్ నివేదిక వెల్లండించిందని తెలిపారు. సింగరేణి ఓబీ కాంట్రాక్టర్లు, నాయకులు, అధికారులు, సింగరేణిలో బొగ్గు మింగిన వారిపై ముందు విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రభుత్వం దాదాపుగా రూ.47 వేల కోట్లు సింగరేణికి బకాయిలు చెల్లించకపోవటంతోనే ఆ సంస్థ నిర్వహణ భారంగా మారిందని కవిత తెలిపారు. ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తే ఆ డబ్బుతో వచ్చే వడ్డీతో సంస్థ సజావుగా సాగుతుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెళ్లి ప్రభుత్వంతో మాట్లాడగానే సింగరేణిలో బొగ్గు ప్రొడక్షన్ తగ్గించారని కవిత చెప్పారు.

# వాకథాన్.. జోష్!

## ఫుడ్ సేఫ్టీపై అవేర్‌నెస్

3

- జలవిహార్ వద్ద వాక్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర
- పాల్గొన్న సుమారు వెయ్యి మంది విద్యార్థులు, యువత
- జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకూ రన్



# నాగారం డివిజన్ లో నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలు

## --- నాగారం డివిజన్ 20బూత్ లలో బీజేపీ జెండా ఏవో ఆవిష్కరణ..





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నాగారం డివిజన్‌లో పెద్ద ఎత్తున బీజేపీ జెండాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ “(Nation First)” నేషన్ ఫస్ట్ అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతుందని తెలిపారు. 47 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ నాయకులు, కార్యకర్తల త్యాగాల వల్లే ఈరోజు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. నాగారం డివిజన్ బీజేపీ అద్యక్షులు కొండా బోయిన నాగరాజు యాదవ్ మాట్లాడుతూ..” సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” అనే భావంతో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే బీజేపీ పార్టీ లక్ష్యమని చెప్పారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతాన్ని గుర్తు చేస్తూ, సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ పథకాలు చేరాలనే లక్ష్యంతో బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాగారం డివిజన్ ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నాగారం డివిజన్‌లో సుమారు 20 బూత్‌లలో జెండాలు ఎగరవేయడం పార్టీ ఎదుగుదలకు మంచి పరిణామమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవరం లక్ష్మి, మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్ ,మాజీ పీఎస్ఎస్ డైరెక్టర్ కొండేటి ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, రామారం మహేందర్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు వల్లల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజ్ యాదవ్, కార్యదర్శి బోల్లపు సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, నాయకులు శంకర్ రెడ్డి , జమ్మల శంకర్ తాటకొండ రవీందర్,బుధవరం వేణుగోపాల్, రవీందర్ రెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, నెల్లుట్ల నవీన్, మంచాల మహేందర్, జూపల్లి నరేష్, అక్కల సురేష్, భువనేశ్వరి, విజయలక్ష్మి, ముద్రగణం

శ్రీనివాస్ యాదవ్, సూర్వి రాజు, రమాదేవి, షాజీ, కృష్ణ చారి, విజయ్, సతీష్ , శ్రీకాంత్ యాదవ్, బూత్ అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, కత్తురోజు అశోక్ చారి, వెంకట చారి, గుమ్మడి చంద్ర రెడ్డి, యాదగిరి, మహేష్, సంజయ్, కుమార్ యాదవ్, పొట్ట సుధాకర్, మల్యాల మధు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ రావు నాగర్ లో భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం లో సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో వివిధ బూత్‌లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా--- జి ఆర్ రెడ్డి నగర్ కాలనీ వద్ద రణం సిద్దేశ్వర ఓబీసీ మోర్చా నాయకుడు మరియు నాగపురి నవీన్ యువమోర్చా నాయకుడు నేతృత్వంలో, జై జవాన్ కాలనీ వద్ద శివకామేశ్వరి మహిళా మోర్చా నాయకురాలు నేతృత్వంలో, పరిమళ నగర్ (శ్రీనగర్ కాలనీ) వద్ద శ్రీ సిద్దూరి సంపత్ రావు మరియు జివిఎన్ రావు జిల్లా కార్యవర్గ సభ్యులు నేతృత్వంలో, భవాని నగర్ వద్ద ఉమా శ్రీధర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మరియు రజనీకాంత్ రెడ్డి నేతృత్వంలో, సోనీ సెంటర్ కమలానగర్ వద్ద సందీప్ చారి ఓబిసి మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కో కన్వీనర్ మరియు డివిజన్ ఉపాధ్యక్షుడు సోమేశ్ నాయుడు నేతృత్వంలో, పిస్తా హౌస్ ఏఎస్ రావు నగర్ వద్ద శ్రీ వేణుగోపాల్ రావుడివిజన్ కోశాధికారి మరియు సీనియర్ నాయకులు రామ్మోహన్ నేతృత్వంలో మహేష్ నగర్ కాలనీ వద్ద రాజు యాదవ్ డివిజన్ ఉపాధ్యక్షుడు మరియు మురళీ దేవా గౌడ్ డివిజన్ కార్యదర్శి నేతృత్వంలో కాప్రా మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా నాగేంద్ర ప్రసాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు మరియు శ్రీమతి హేమలత సీనియర్ నాయకురాలు నేతృత్వంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.బూతు వారి జెండా ఆవిష్కరణ తర్వాత నాయకులు కార్యకర్తలు అందరూ రాధిక క్రాస్ రోడ్స్ వద్దకు చేరుకున్నారు. డివిజన్ కేంద్రంగా రాధిక క్రాస్ రోడ్ వద్ద డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్య నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసల బ్రహ్మాచారి ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ ఆశయాలు, అభివృద్ధి దిశగా పార్టీ తీసుకుంటున్న కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం మాట్లాడుతూ---భారతీయ జనతా పార్టీ స్థాపన నుండి దేశ సేవ, ప్రజా సేవ లక్ష్యంగా పనిచేస్తోందని, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఆంత్యోదయ సిద్ధాంతం ఆధారంగా చివరి వ్యక్తికి సేవ అందించడమే పార్టీ ధ్యేయమని తెలిపారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాధిక క్రాస్ రోడ్ కేంద్రంగా జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో---సీనియర్ నాయకులు దొంతుల ప్రభాకర్ దళిత మోర్చా నాయకుడు., ఏనుగు రాజి రెడ్డి (కిసాన్ మోర్చా మేడ్చల్ రూరల్ అధ్యక్షుడు), నర్సిరెడ్డి, ప్రభుదాస్ ,డివిజన్ ఉపాధ్యక్షుడు, శ్రీ రమేష్ బాబు , శ్రీ పృథ్వ,, శ్రీ బాలకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా సభ్యులు, యువ మోర్చా కార్యకర్తలు మరియు అనేక మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వేగంగా స్పందించి బాధితులకు న్యాయం చేయాలి

## పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటుంది -- డీఎస్పీ ప్రసన్న కుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు మరియు పోలీస్ సంబంధిత ఇబ్బందులను మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ నేరుగా తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ .ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేందుకు సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని సందర్భాల్లో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెరిగిందని తెలిపారు.

# ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమలను పక్కగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99






రోజుల కార్యక్రమలను జిల్లా అధికారులు పక్కగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, క్షేత్రస్థాయి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

## వివిధ సమస్యలపై ప్రజల నుండి 98 దరఖాస్తుల స్వీకరణ



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు)** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా,పుప్పాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్






**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పుప్పాల ఫౌండేషన్ జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ వారి సౌజన్యంతో భారీ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీ వివేకానంద , జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పాల్గొంటారు. తేదీ: ఏప్రిల్ 7 సమయం: ఉదయం 10:00 గంటలకు వేదిక: మారుతి మెడికల్ హాల్ ఏ రోడ్స్, సంజయ్ గాంధీ నగర్, షాపూర్ నగర్. విశేషాలు: మల్లారెడ్డి నర్సింగ్ విద్యార్థులచే డెంగ్యూ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం (Skit/Script). నిపుణులైన డాక్టర్లచే ఉచిత వైద్య పరీక్షలు. డివిజన్ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుచున్నాము అని అన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ దందాపై ప్రజల ఆరోపణలు తీవ్రం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

## బలవంతపు బుక్స్, యూనిఫార్మ్ విక్రయంపై తల్లిదండ్రుల ఆగ్రహం






**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** ఈసీఐఎల్ పరిధిలోని నారాయణ మరియు పలు స్కూల్లపై తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పలుమార్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, నిబంధనలను పట్టించుకోకుండా స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు.

**ప్రధాన అంశాలు:** స్కూల్ పేరు ముద్రించిన నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు గతంలో పలుమార్లు సీజ్ చర్యలు చేపట్టినప్పటికీ, అక్రమ విక్రయాలు కొనసాగుతున్నాయని విమర్శలు యూనిఫార్మ్‌ను కూడా స్కూల్ ద్వారానే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి ఫీజుల విషయంలో పారదర్శకత లేకుండా అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఈ చర్యల వల్ల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆవేదన

**సంఘాల స్పందన:** ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ సంఘాల ప్రతినిధులు సత్య ప్రసాద్, ధర్మేంద్ర ఈ వ్యవహారంపై ఆందోళన వ్యక్తం చేశారు.

**ఇతర పాఠశాలలపై కూడా అనుమానాలు:** సమీపంలోని మరికొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఇదే తరహా పరిస్థితులు ఉన్నట్లు సమాచారం దీంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మరింత పెరిగింది

**స్కూల్ స్పందన:** ప్రిన్సిపాల్ మంజుల స్పందిస్తూ, తాను కేవలం ఉద్యోగి మాత్రమేనని ఈ వ్యవహారాలు యాజమాన్యం పరిధిలోకి వస్తాయని తెలిపారు తల్లిదండ్రుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు

**డిమాండ్లు:** ఎంఈఓ, డీఈఓ అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలి ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలి నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలి అని ప్రజలు తీవ్ర స్థాయి సోషియల్ మీడియా వేదికగా లో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు రూపకల్పనలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** సోమవారం 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని డీప్ రూట్స్ హై స్కూల్ ఆవరణలో స్కూల్ అన్యువల్ డే వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరగగా ఈ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు రూపకల్పనలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, తల్లిదండ్రులు ప్రతిరోజు కొంత సమయాన్ని పిల్లలతో కేటాయించి మాట్లాడినట్లయితే పిల్లల్లో మానసిక ధైర్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శేషు కుమార్, ప్రిన్సిపల్ ఛాయా, నాయకులు నదీమ్ రాయ్, ఆటో బలరాం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ హిల్స్ కురుమనగర్ లో 2 కోట్ల 50 లక్షల తో అభివృద్ధి పనులు ప్రారంభం

## అభివృద్ధి పనులను పరిశీలించిన పరమేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి








**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే సోమవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ హిల్స్ లో విస్తృతంగా పర్యటించారు. ఉప్పల్ హిల్స్ కాలనీ,సమాధాన్ సొసైటీ,కురుమనగర్ లో ₹1 కోటి 72 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, 72 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ హిల్స్,కురుమనగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో దుర్గం నవీన్ ,అబ్బయ్య,సుధాకర్ యాదవ్,గోవింద్ కుమారస్వామి,శ్రీనివాస్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,మహేందర్ గారు ,సుధాకర్ యాదవ్,గోవింద్ కుమార్ రాజు చారి,శ్రీనివాస్ గౌడ్,గోవిందు . ఎం సుధాకర్ రెడ్డి . సత్యనారాయణ చారి . అక్కు రవి . టి శ్రీనివాస్ రెడ్డి .. పి మహేందర్ . . కే బీరయ్య. .అమృత రాజ్ కుమార్ . అమృత రమేష్ . కే రమేష్ యాదవ్ . కే మధు . గోవింద్ కొమురయ్య .స్వామి . గోవిందు . ఎం సుధాకర్ రెడ్డి . సత్యనారాయణ చారి . అక్కు రవి . టి శ్రీనివాస్ రెడ్డి .. పి మహేందర్ . . కే బీరయ్య. .అమృత రాజ్ కుమార్ మహేందర్ సంజయ్ అనిత మేడం విమల్ హుస్సేన్ కుమార్ వెంకటేష్ ఆటో చందు పూల చందు శ్రీనివాస్ నరేష్. అమృత రమేష్ ,కే రాజు. కేసని మల్లేష్. సందీప్. నరసింహా గౌడ్. మల్లయ్య. ఎల్లయ్య. కృష్ణ. కే రమేష్ యాదవ్ . కే మధు . గోవింద్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ బంద్ విజయవంతం.. పట్టణంలో భారీ ర్యాలీ



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** జరుగుతున్న దాడులకు నిరసనగా బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెదక్ పట్టణ బంద్ విజయవంతం అయింది. మెదక్ పట్టణంలోని గాంధీ నగర్ హనుమాన్ దేవాలయం, మంబోజి పల్లి హనుమాన్ దేవాలయం పరిశుభ్రం, ఆవుల పల్లి ఆలయాల పై జరిగిన దాడులకు నిరసనగా మెదక్ బంద్ కు పిలుపునిచ్చారు. పట్టణ బంద్ కు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుకు వ్యాపార, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు, పెట్రోల్ బంక్లు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఉదయం నుంచే షాపులు మూసి ఉన్నాయి. హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులకు నిరసనగా యువత, హనుమాన్ మాల దారులు భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ నగర్ హనుమాన్ దేవాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. మెదక్ పట్టణంలో పలు వీధుల్లో తిరుగుతూ వెళ్ళిన ర్యాలీ మంబోజి పల్లి వరకు సాగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం, బీ జే వై ఎం అధ్యక్షుడు సతీష్ లు మాట్లాడుతూ ఇటీవల హిందూ దేవాలయం పై దాడులు పెరగడం పై ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది ఉద్దేశ్య పూర్వకంగా దాడులు చేస్తున్నారని ఇలాంటివి ఆపకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆలయాలను అపవిత్రం చేసి దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మళ్ళీ జిల్లాలో దేవాలయాల పై దాడులు సాగితే ఊరుకోమని అన్నారు ఈ ఆందోళనలో హిందూ సంఘాలతో పాటు వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వాటర్ వర్క్స్ ఎండీని కలిసి పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించినా మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు ముందుండే నాయకురాలు బొంతు శ్రీదేవి యాదవ్ , వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లోని పలు అత్యవసర సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

1) కాలనీల అత్యవసర పనుల మంజూరు కోసం ప్రత్యేక విజ్ఞప్తి

ఈ సందర్భంగా నేతాజీ నగర్ (2 లైన్స్), వీర్ కాలనీ, లోకమాత కాలనీ, డాక్టర్స్ కాలనీ, కుషాయిగూడ, మీనాక్షి నగర్ (2 లైన్స్), శిశు మందిర్ స్కూల్ పరిసరాలు, ఫుకెట్ నగర్, కృష్ణారెడ్డి నగర్ కాలనీలలో అత్యవసరంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేకంగా వివరించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎండీ అశోక్ రెడ్డి వెంటనే పనులకు అనుమతులు మంజూరు చేసి, వచ్చే 15 నుండి 20 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

2) రూ.40 లక్షల కార్పొరేటర్ బడ్జెట్ సాధన

బొంతు శ్రీదేవి యాదవ్ నిరంతర కృషి ఫలితంగా హైదరాబాద్ మున్సిపల్ వాటర్ సివిల్ సప్లై సర్వీస్ బోర్డ్ కింద కార్పొరేటర్ బడ్జెట్‌లో రూ.40 లక్షల నిధులు మంజూరు చేయబడినట్లు తెలిపారు.

ఈ నిధులతో సాయి కృష్ణ ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ, మీనాక్షి నగర్, కుషాయిగూడ తదితర నాలుగు కాలనీలలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

3) ప్రభుత్వ నిధులు విడుదల కాగానే పనుల ప్రారంభం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కేటాయించిన బడ్జెట్‌కు సంబంధించిన ప్రభుత్వ నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎండీ హామీ ఇచ్చినట్లు బొంతు శ్రీదేవి యాదవ్ ప్రజలకు తెలియజేశారు.

4) హనుమాన్ నగర్‌కు కొత్త పైప్‌లైన్ కోసం బలమైన విజ్ఞప్తి

హనుమాన్ కాలనీలో ఇప్పటికే శాంక్షన్ అయిన 200 మీటర్ల డియా పైప్‌లైన్ చేంజ్ ఆఫ్ సైట్ కారణంగా చర్లపల్లి ప్రాంతానికి మళ్లించి, హనుమాన్ నగర్‌కు 300 మీటర్ల కొత్త డియా పైప్‌లైన్‌ను మంజూరు చేయాలని బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేకంగా కోరారు.

15 రోజుల్లో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామని హామీ ఈ అన్ని పనులను వచ్చే 15 రోజుల్లో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇవ్వగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించిన సంబంధిత అధికారులకు బొంతు శ్రీదేవి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీ, హఫీజ్ పేట్ గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నళబీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ లో సీనియర్ నాయకులు సత్యనారాయణ మరియు విష్ణు దత్ హఫీజ్ పేట్ గ్రామంలో కంటేస్టేడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని జెండా ఎగురవేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతా వాదానికి కట్టుబడి, పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ, అటల్, అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శకంలో అమిత్ షా , జేపీ నడ్డా నాయకత్వంలో 14 కోట్ల సభ్యత్వాలు, 10 లక్షల బూత్ లకు గాను 7,60,000 బూత్ కమిటీ లు, 17000 డివిజన్ల కమిటీలు,950 జిల్లాల కమిటీలు,33 రాష్ట్రాల అధ్యకులతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని తెలిపారు, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాత ను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో ప్రతి నాయకుడు, కార్యకర్తలందరూ పాల్గొని దొంగవోట్లు, తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, రాబోయే రోజుల్లో వచ్చే సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త ,నాయకులు ఇప్పటి నుండే పనిని ప్రారంభించాలని సూచించారు, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ గెలుపు సీఎంసీ ఎన్నికల నుండి ప్రారంభమై రాష్ట్రం లో ఏ ఎన్నిక జరిగినా గెలిచేందుకు మోదీ నాయకత్వంలో ప్రతి ఒక్కరం మన వంతు కృషి చేయాలన్నారు,డివిజన్ అధ్యక్షులు జితేందర్, రాధాకృష్ణ యాదవ్ ,రమణయ్య ,శ్రీనివాస్ యాదవ్, రాజు, శ్రీశైలం కురుమ, శ్రీధర్ గౌడ్, రంగారెడ్డి, జగన్ గౌడ్ ,రవి, శ్రీనివాస్, మనోజ్ యాదవ్, రాజు,పద్మ,వినయ్, శివ కుమార్ యాదవ్,రమేష్ యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆవుల రాజి రెడ్డి ఆధ్వర్యంలో రెండవ విడత జాబ్ మేళా విజయవంతం

**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోనీ శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్ లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ జాబ్ మేళా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మొత్తం సుమారు 600 మంది యువత హాజరై ఉద్యోగ అవకాశాల కోసం పాల్గొన్నారు.జాబ్ మేళాలో వివిధ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశాయి. అందులో భాగంగా 200 మందికి ఉద్యోగ అవకాశాలు లభించగా, మరో 150 మంది అభ్యర్థులు తదుపరి దశల కోసం షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తన ముఖ్య లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించి నిరుద్యోగ యువతకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత ఆవుల రాజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని కోరారు.



# రైతులపై ఉన్నత అధికారుల నిర్లక్ష్య వైఖరి



**ఝరసంఘం వాస్తవ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా ఝరసంఘం మండలం వనంపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 57 లో గల 24 ఎకరాలు 26 గుంటల పట్టా భూమి, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన లంబాడి వంశస్థుల భూమి తాత ముత్తాతల నుండి సాగు చేస్తూ జొన్న, కుసుమ, కంది మొదలైన పంటలు పండించి కొంటున్నారు. ఈ పట్టా భూమి దాదాపు 56 మంది చిన్న రైతుల పేరు మీద ఉంది, ఈ భూమి పై కన్నేసిన బడా పెత్తందారు వెంకటేశ్వర్ రావు, ఈ భూమి పక్కన తనకు ఉన్న వంద పైచిలుకు భూమి కి అనుకోని ఉన్న ఈ చిన్న ఎస్టీ రైతుల భూమి పై కన్ను పడి తమిళనాడు మాజీ గవర్నర్ పీస్ రామ్ మోహన్ రావు మా మేన మామ అని, డీజీపీ వాళ్ల చుట్టం అని, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ బంధువు అని చెప్పి ఈ చిన్న రైతుల భూమి కబ్జా చెయ్యడానికి చూస్తున్నారు అని రైతుల ఆవేదన చెందుతున్నారు.రైతులు బాధ చెప్పడానికి అని కలెక్టర్ ఆఫీస్ కి వస్తె, నిర్లక్ష్యంతో వ్యవహరించిన కలెక్టర్.గిరిజన రైతులు తమ బాధను చెప్పడానికి ఏమి చెయ్యాలో అర్థం కాక మీడియా నీ ఆశ్రయించడం జరిగింది.లంబాడి రైతులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసి మా తాతలు నుండి సంక్రమించిన భూమిని కాపాడాలి అని కోరినారు.రాష్ట్ర లంబాడి హక్కుల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ మా లంబాడీల పట్టా భూమిని ఎవరైనా కాజయ్యడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదు అని అవసరం అయితే రాష్ట్ర స్థాయిలో ఎస్టీ లను ఏకం చేసి ఉద్యమిస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోజ్యనాయక్ తండా రైతులు బోజ్యనాయక్, మాజీ గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్, గణేష్, దేవుల, రమేష్, శంకర్ నాయక్ , జీవులు, శక్రియ మొదలగు రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు



సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కండ్లకోయ లోని నిమ్మల కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమం లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టి పీ సీ సీ ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఒ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని హరివర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో గోరక్ష చట్టాల కఠిన అమలు అవసరం విశ్వహిందూ పరిషత్ డిమాండ్



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం తెలంగాణ రాష్ట్రంలో గోరక్షణ చట్టాలను మరింత కఠినంగా, సమర్థవంతంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ విశ్వా హిందూ పరిషత్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శ్రీ రామకృష్ణారావును కలిసి విశ్వా హిందూ పరిషత్ ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ, గోమాత భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. గోవు కేవలం ఒక జంతువు మాత్రమే కాకుండా, భారతీయ జీవన విధానంలో పూజనీయ స్థానం కలిగిన పవిత్ర ఆరాధ్యరూపమని తెలిపారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణా, అక్రమ వధ, చట్టవిరుద్ధ మాంస రవాణా వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**వారి ప్రధాన డిమాండ్లు:** రాష్ట్రవ్యాప్తంగా గోరక్షణ చట్టాల అమలుపై ప్రత్యేక నిఘా ఏర్పాటుగోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ నియామకం సరిహద్దులు, హైవేలు, చెక్‌పోస్టుల వద్ద కఠిన తనిఖీలు అక్రమ వధశాలలు, అనుమతి లేని మాంస రవాణా కేంద్రాలపై తక్షణ చర్యలు గోవధ, అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై కఠిన శిక్షలు గోశాలలకు ప్రభుత్వ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు, ఆర్థిక సహాయం గోరక్షణపై పోలీసు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖల మధ్య సమన్వయం పెంపు గోరక్షణ అనేది కేవలం మతపరమైన అంశం మాత్రమే కాకుండా, సాంస్కృతిక, ఆర్థిక, పర్యావరణ, వ్యవసాయ పరిరక్షణకు సంబంధించిన జాతీయ బాధ్యతగా చూడాలని విశ్వ హిందూ పరిషత్ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో చురుకైన చర్యలు తీసుకుని, చట్ట ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. వినతిపత్రంపై స్పందించిన చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు గోహత్య నిషేధ చట్టాలను కఠినంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు పగుడాకుల బాలస్వామి, రమేష్, సుభాష్ చందర్, స్వామీజీలు దుర్గానంద, సర్వేశ్వర శివయోగి అంబిక, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. భవదీయులు పగుడాకుల బాలస్వామి ధర్మచార్య సంపర్క ప్రముఖ్ విశ్వహిందూ పరిషత్, తెలంగాణ రాష్ట్రం 9912975753 / 9182674010

# యువత స్వయం ఉపాధి వైపుగా అడుగులు వేయాలి : బిఆర్ఎస్ ఎల్పి, విప్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** 125 – గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీలో " ఇమ్రాన్ బేగ్, బోయిని మహేష్, శ్రావణ్" ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఐఎంఎస్ రియల్ ఎస్టేట్" కార్యాలయాన్ని ఆదివారం సాయంత్రం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యువత స్వయం ఉపాధి వైపుగా అడుగులు వేసి అభివృద్ధి చెందేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారం చక్కని ఎంపిక అన్నారు. అనంతరం సీనియర్ నాయకులు నవాబ్ భాయ్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు నవాబ్ ఖాన్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నాగేష్, చిన్న చౌదరి, సంఘమేష్, హామీద్, ప్రసాద్, నవీన్, వాహిద్, జునైద్,ఆసిఫ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ ఫోక్సో కేసు లో నిందితుడికి జీవిత ఖైదు




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ పీఎస్ పరిధిలోని సాయి నగర్ లో 2010లో జరిగినా మైనర్ అమ్మాయి రేప్ అండ్ మర్డర్ కేసు నందు నిందితుడు కాకర్ల అనిల్ కుమార్ పై 2012 నుండి నాన్ బేలబుల్ వారెంట్ పెండింగ్ ఉండగా కుషాయిగూడ సిఐ భాస్కర్ రెడ్డి సార్ యొక్క చొరవతో అట్టి కే నిందితున్ని 2025 నవంబర్లో విజయవాడలో పట్టుకొని జైలుకు తరలించడం జరిగింది. అట్టి కేసుజతీ.చీశీ: 169/ 2010 ఫాస్ట్ ట్రాక్ ఫోక్సో నేరేడ్మెట్ కోర్టు నందు విచారణ జరుగగా విచారణ అనంతరం జడ్జి గారైన ఆశాలత మేడం ముద్దాయికి సోమవారం అనగా 6.4.2026 జీవిత ఖైదు మరియు ?1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది ఇట్టి కేసులో విచారణ అధికారి ముత్యం రెడ్డి సార్, మంచి ఎఫర్ట్స్ చేసిన ఎస్సై సుధాకర్ రెడ్డి సార్, సతీష్ ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస చారి , కోర్టు కానిస్టేబుల్ జి శ్రీనివాస్, ఏఎస్ఐ భూములు, హెచ్ సి సత్యం, రామచందర్, అంజయ్య, రమేష్ లను అధికారులు అభినందించారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించిన కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ సోమవారం షాపూర్ నగర్ లోని వారి నివాసంలో నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు సమస్యలపై అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సరఫరా వంటి సమస్యలపై వారిని కలిసి వినతి పత్రాలను అందించారు..వారు తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నిటిని తక్షణమే పరిష్కరించారు...మరికొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు...

# కొంపల్లిలో ఘనంగా బీజేపీ స్థాపిత్ దివస్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** భారతీయ జనతా పార్టీ స్థాపిత్ దివస్ సందర్భంగా కొంపల్లి ఒ దూలపల్లి డివిజన్ అధ్యక్షుని బాధ్యతలో నేడు, జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా.మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు ముఖ్య అతిథులుగా కొంపల్లి ఒ దూలపల్లి డివిజన్ పరిధిలోని మార్కెట్ రోడ్డు, సెంట్రల్ పార్క్, పోచమ్మగడ్డ, దూలపల్లి, శ్రీనివాస కాలనీ, జయాబేరి పార్క్, ఎన్.సి.ఎల్ కాలనీ వంటి పలు బూత్ పరిధిలో బీజేపీ జెండాను ఎగురవేశాము. కార్యక్రమంలో భాగంగా మిఠాయి తినిపించి బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపాను. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివాజీ




రాజు, అశోక్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు చక్రధర్, నరసింహ, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. – పెద్దబుద్దల సతీష్ సాగర్ (కొంపల్లి దూలపల్లి డివిజన్ అధ్యక్షులు, బీజేపీ).



• కేసీఆర్ తొవ్వలోనే రేవంత్ రెడ్డి

# ఆధ్యాత్మికం.. టూరిజం!

## ఆలయాలపై రేవంత్ ఫోకస్

దేవాలయాల బాటపట్టిన రేవంత్
ఓంకారేశ్వరం నుంచి బాసర వరకు
రామప్ప శైలిలో ఓంకారేశ్వరస్వామి ఆలయం
దక్షిణ కాశిగా అభివృద్ధి చేసే చాన్స్
₹700 కోట్లు ఖర్చు చేయనున్న సర్కారు
ఎనిమిది ఎకరాల్లో శివాలయాల సమూహం
భద్రాచలంలోనూ అభివృద్ధి పనులు
₹351 కోట్లతో ఆలయ విస్తరణకు చర్యలు
₹251 కోట్లతో సమ్మక్కసారలమ్మ గద్దెల అభివృద్ధి
బాసర ఆలయ అభివృద్ధికి ₹225 కోట్లు
టెంపుల్ టూరిజం.. యువతకు ఉపాధి మార్గం
రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ

ఏపీ, తెలంగాణలోని పలు ఆలయాలకు వెళ్లి, ప్రార్థన చేసి, ఆధ్యాత్మిక అనుభూతి పొందుతాం. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా అదేబాటలో నడుస్తున్నారు. ఇటీవల ఓంకారేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన, భద్రాచలం సీతారామ కల్యాణ మహోత్సవం, సోమవారం (ఏప్రిల్ 6) బాసర సరస్వతి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ఇట్లా ఒక్కొక్క ఆలయం దగ్గరా సీఎం కనిపిస్తున్నారు. గతంలో కేసీఆర్ యాదాద్రి వంటి ఆలయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి యాగాలు కూడా నిర్వహించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదేమార్గంలో నడుస్తున్నారా? లేక మరేదైనా కారణం ఉందా?.. ఈ ఆధ్యాత్మికకోణం.. కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ప్లస్ అవుతుందా? అనే అంశాలు పొలిటికల్ సర్కిళ్లలో పెద్ద ఎత్తున చర్చలోకి వస్తున్నాయి.

వాస్తవ తెలంగాణ :

### ఓంకారేశ్వర స్వామి ఆలయం - మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్..

మార్చి 28, 2026న మంచిరేవుల (గండిపేట్) దగ్గర సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ ఆలయం రామప్ప ఆలయ శైలిలో నిర్మాణం అవుతుంది. దీన్ని 'దక్షిణ కాశి'గా అభివృద్ధి చేస్తారు. మొత్తం 700 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 8 ఎకరాల్లో శివాలయాల సమూహం ఏర్పాటు చేస్తారు. సీఎం తన కుటుంబ సభ్యులతో కలిసి గోపూజ, అభిషేకం చేశారు. ఇది కేవలం ఆలయం కాదు మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లో భాగం. హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన నది, ఆధ్యాత్మిక వాతావరణం రెండూ లభిస్తాయి అని తెలంగాణ ప్రభుత్వ అధికారిక ప్రెస్ రిలీజ్‌లో తెలిపింది.



### భద్రాచలం సీతారామ ఆలయం

351 కోట్లతో భారీ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన. మార్చి 27, 2026న భద్రాచలంలో సీతారామ కల్యాణ మహోత్సవంలో సీఎం రేవంత్ పాల్గొని ఆలయ విస్తరణకు భూమి పూజ చేశారు. మొదటి దశలో ₹351 కోట్లు ఖర్చు చేసి ఆలయం, గోదావరి ఘాట్లు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తారు. ₹180 కోట్లు ఆలయ విస్తరణకు, ₹96 కోట్లు పరిసరాలకు, ₹75 కోట్లను ఘాట్ల అభివృద్ధికి కేటాయించారు. భక్తులు ఇకపై క్వాలిటీ రోడ్లు, శుభ్రమైన గదులు, సులభంగా దర్శనం పొందవచ్చు. ఖమ్మం, భద్రాచలం ప్రాంత ప్రజలకు టూరిజం ద్వారా ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ ప్రభుత్వం అధికారిక సైట్ ద్వారా తెలిపింది.



### సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధి

సమ్మక్కసారలమ్మ మహా జాతర (మేడారం జాతర) తెలంగాణ ఆదివాసీ సంస్కృతి, అతి పెద్ద ఆధ్యాత్మిక వేడుక. ఈ జాతరను కుంభమేళా స్థాయిలో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి సుమారు ₹251 కోట్లు కేటాయించి, సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజు గద్దెల విస్తరణకు ₹101 కోట్లు ఖర్చు చేశారు. భక్తుల సౌకర్యాలైన రోడ్లు, క్యూలైన్లు, వసతి, డ్రైనేజీ, ఫ్లడ్ మేనేజ్‌మెంట్ కోసం మిగిలిన నిధులు కేటాయించారు. నాలుగు లైన్ రోడ్లు, 29 ఎకరాలు + 63 ఎకరాలు అదనపు భూమి సేకరణ, గ్రానైట్ నిర్మాణాలు అన్నీ ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా జరిగాయి. జనవరి 2831, 2026లో జరిగిన మహా జాతరకు కుంభమేళా తరహా ఏర్పాట్లు చేసి, లక్షల భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేలా చూశారని తెలంగాణ ప్రభుత్వ అధికారిక ప్రెస్ రిలీజ్ తెలిపింది.

### బాసర సరస్వతి ఆలయం ₹225 కోట్ల మాస్టర్ ప్లాన్..

ఏప్రిల్ 6, 2026 (సోమవారం) నిర్మల్ జిల్లా బాసరలో సీఎం శంకుస్థాపన చేశారు. జ్ఞాన సరస్వతి ఆలయానికి ₹225 కోట్లు కేటాయించారు. గోదావరి పుష్కరాలు (2027) ముందు భక్తుల సౌకర్యాలు, రాజగోపురం, వసతి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. సీఎం సమీక్షలో తిరుమల తరహాలో ఆలయాల్లో రాజకీయ సభలు, జెండాలు, ప్రదర్శనలు నిషేధించాలని ఆదేశించారు. ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.



### ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై దృష్టి

మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రి ఆలయానికి ₹1,800 కోట్లు ఖర్చు చేసి ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేశారు. యాగాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై దృష్టి పెడుతున్నారు. ఇక.. రేవంత్ రెడ్డి "నేను ప్రాక్టీసింగ్ హిందూ" అని చెప్పుకుంటూ, ఆలయాలను రాజకీయాల నుంచి దూరంగా ఉంచాలని నిర్ణయం తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇది కేవలం రాజకీయం కాదు టూరిజం, ఉద్యోగాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు బూస్ట్ అని.. హైదరాబాద్, తెలంగాణ, ఆంధ్ర ప్రజలు మరింత సులభంగా ఆలయాలను చేరుకోవచ్చనే ప్రచారం చేస్తున్నారు. పర్యాటక రంగం వృద్ధి చెందాలంటే.. ఆలయాల అభివృద్ధి కీలకం అని సీఎం రేవంత్ రెడ్డి బలంగా నమ్ముతున్నారని, అందుకే.. ఆలయాలపై ఫోకస్ చేస్తున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.



# సిసి రోడ్డు పనులు ప్రారంభం



**జిన్నారం వాస్తవ తెలంగాణ న్యూస్** జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో 18 వార్డు కౌన్సిలర్ దీన ప్రవీణ్ ఆధ్వర్యంలో గతంలో ఉన్న పెండింగ్ సిసి రోడ్డు పనులు ప్రారంభం. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్ తోట సంజీవ యనగండ్ల నరేందర్ గోకర్ శ్రీనివాస్ గౌడ్ బాల్ రెడ్డి శంకరయ్య పల్నాటి భాస్కర్ పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య సమస్త కుట్టు శిక్షణ కేంద్రం



**మునిపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని పెద్ద గోపులారం గ్రామం లో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించి 26-మహిళలకు శిక్షణ ఇచ్చి మరియు కుట్టు యంత్రం 26-పంపిణీ చేయడం జరిగిందిలి ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి గోపులారం సర్పంచ్ మల్లేశం, తాజా మాజీ ఎంపీటీసీ పాండు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు రసూల్ పటేల్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మునిపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని మన్నాన్పల్లి గ్రామం లో సీ సీ రోడ్ నిర్మాణ కార్యక్రమం లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అంజి రెడ్డి, ఉప సర్పంచ్ ఆనంద్ అండ్ మారుతి, సీనియర్ నాయకులు రాజు దొర, రసూల్ పటేల్, ప్రతిప్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యానికి ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన పటాన్ చెరు పోలీసులు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో గల పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే రామేశ్వరం బండా(వీకర్ సెక్షన్ కాలనీ) నివచించే నరసింహ అనే యువకుడు నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను అని 100 కు కాల్ చేయగా...పోలీస్ పెట్రోలింగ్ విధుల్లో ఉన్నటువంటి పటాన్ చెరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే ఏ.ఎస్ఐ సంపత్ కుమార్,కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ స్పందించి 100 కాల్ చేసిన ఆత్మహత్యానికి పాల్పడుతున్న నరసింహ అనే కాపాడారు.అలాగే సదరు ఆత్మహత్యానికి పాల్పడిన నరసింహ అనే వ్యక్తిని వైద్య నిమిత్తం కొరకు పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఏప్రిల్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** ఏప్రిల్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని,జిల్లా వ్యాప్తంగా 518 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులు, ట్రాన్స్ పోర్ట్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, రైస్ మిల్లర్ల యాజమాన్లలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, ధాన్యం కొనుగోలు సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గన్ని బ్యాగులు, తూకం, తార్పాలిన్ కవర్లు, మొదలగు సామాగ్రి అందుబాటులో ఉండాలన్నారు. రైస్ మిల్లు యజమానులు హమాలీని, రవాణా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైస్ మిల్లులో అన్లోడింగ్ ప్రక్రియ త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్ యజమాన్యాలకు సూచించారు. యాసంగి సీజన్ సిఎంఆర్ ను కూడా త్వరగా చేయాలని సూచించారు. తూనికల కొలతల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, రైస్ మిల్లుల్లో ధాన్యం తూకం కొలతలను తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి నిత్యానంద, ఫీల్డ్ సప్లై మేనేజర్ జగదీష్, జిల్లా కోపరేటివ్ అధికారి కరుణాకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, రైస్ మిల్లు యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో బీజేపీ జెండాను విష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశపాండే , సంగమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు పాల్గొన్నారు.జిల్లా సీనియర్ నాయకులు రాములు, సుభాష్ రెడ్డి,రాజు రాథోడ్, వెంకట నర్సింహా రెడ్డి, అరుణ్ రాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వివిధ మండలాల అధ్యక్షులు ఆదిత్య, విజయ్, గిరి, వాసు మరియు ఇతర నాయకులు హాజరయ్యారు. అదేవిధంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ , నాయకులు పవన్, సుమన్ నాగరాజు, భూమయ్య, మీనా మరియు ఇతర కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# తెలంగాణ రైజింగ్ 2045 లక్ష్యాలకు వ్యవసాయం కీలకం -- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ , ఇక్రిశాట్ సంయుక్త ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యువ రైతులకు సాయిల్ హెల్త్ వాలంటీర్లు గా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం , జిల్లా లోని పటాన్ చెరు ఇక్రిశాట్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క రైతును ఎంపిక చేసి సాయిల్ హెల్త్ వాలంటీర్గా శిక్షణ అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు . ఈ శిక్షణలో భూసార పరీక్షలు, పంటల ఎంపిక, పంటల సరళి మార్పులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం, అంతర్ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై నిపుణులు వివరంగా అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రైజింగ్ తెలంగాణ 2045 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, అగ్రిటెక్ వినియోగాన్ని ప్రోత్సహించడం, లాభసాటి పంటలు, పంటల విలువ ,వృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రధాన ఆస్తి భూమి అని, భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని పేర్కొ న్నారు. భూమి ఆరోగ్య పరిరక్షణపై రైతుల్లో అవగాహన పెంచడంలో సాయిల్ హెల్త్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ స్థాయికి చేరేలా వాలంటీర్లు కృషి చేయాలని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత దెబ్బతింటోందని మంత్రి పేర్కొన్నారు . పంటలమార్పిడి ద్వారా భూసారం పెంపొందించవచ్చని సూచించారు . రైతులు బయో ఫెర్టిలైజర్లు, సేంద్రీయ ఎరువులు వినియోగించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు . అంతర్ పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడమే కాకుండా నేల గుణాత్మకతను కూడా మెరుగుపరచవచ్చని అన్నారు. వ్యవసాయ యాంత్రిక పద్ధతులు ,టెక్నాలజీ ఆధారంగా లాభదాయక వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ముఖ్య శాఖ కార్యదర్శి సురేంద్ర మెహన్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానయ్య, కొండా లక్ష్మణ్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి, హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, ×జ=×ూూ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్,డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్ఫోర్డ్ బ్లాడే, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు , వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆహార భద్రతపై అవగాహన పెంపొందించాలి -- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** ఆహార భద్రతలో భాగంగా ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లా ఆహార పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో అవగాహన సదస్సులు, లైసెన్స్ మేళా, ఫుడ్ స్టాళ్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహారంలో కల్తీలపై లైవ్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు.కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో "పండ్లను కృత్రిమంగా పక్వం చేయుటకు సరైన మార్గం" అనే పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అంగన్వాడీ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి, వారికి సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆహార వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందుతూ, ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కల్తీ ఆహారం బారినపడకుండా ఆహార పదార్థాలు కొనుగోలు చేసే ముందు నాణ్యత, ఎక్స్పైరీ తేదీలను పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాలు ఉన్నట్లయితే తక్షణమే ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేస్తే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కల్తీ లేని ఆహార పదార్థాల విక్రయం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు "ఆరోగ్య వారోత్సవం" నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రజలు ఆహార సంబంధిత ఫిర్యాదుల కోసం 9908978790 / 9985600602 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు అమృత, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794